

# జానపద కళారూపాలు

- డా॥ చిగిచర్ల కృష్ణారెడ్డి

**1. ప్రార్థన**

శివ శివ మూర్తివి గననాత
నువు శివును కుమారుడవు గననాత ॥శివ॥
యిద్ది నీదె బుద్దినీదె గననాత
నిన్ను యిగ్గినేశ్వరుడందురు సామి గననాత ॥శివ॥
సదవునీదె సాము నీదె గననాత
సారస్వతి నీకు దండము గననాత ॥శివ॥

**2. ఉపోద్ఘాతం**

జనపదం అంటే పల్లెటూరు. జన పదాలలో నివసించే వారు జానపదులు. జానపదులు అలవోకగా పాడేపాటలు ఆడే ఆటలు అనేక రకాలు. ఈనాడు పండుగల్లో, జాతర్లలో తిరునాళ్ళలో మారుమూల గ్రామాల్లో ప్రదర్శిస్తున్నారు. నగరాల్లో అనుకరణ జానపదగేయాలు, కళారూపాలు అనేకం దర్శనమిస్తాయి. రాష్ట్రంలో ప్రదర్శనయోగ్యంగా ఉన్న కళారూపాలను ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చు.

**3. వ్యష్టినృత్యాలు**

ఒకరు మాత్రం ప్రదర్శించేవి వాద్యసహకారం ఉంటుంది. జ్యోతి నృత్యం, నామాల సింగడు, పులినృత్యం

**4. కథాగనాలు**

ముగ్గురు కళాకారులుంటారు. కథనుగానం చేస్తారు. ఒకరోజు మూడు, ఏడు, తొమ్మిది రోజులు వరకు గ్రామ దేవతల కథలు చెబుతారు. పిచ్చికుంట్ల కథ, బుర్రకథ, ఒగ్గుకథ, పంబకథ, ఆసాదికథ, బైండ్లకథ, దాసరి కథ, రుంజకథ, కిన్నెరకథ

**5. సమిష్టి నృత్యాలు**

వీటిని బృంద నృత్యాలు అంటారు. 20 మందికి పైగా పాల్గొని ప్రదర్శిస్తారు. కోలాటం-ఉరములు-గొరవనృత్యాలు-చెక్కభజన-పండరి భజన-ఒగ్గుడోలు-బీరప్పడోల్లు- తప్పెటగుళ్ళు-డప్పునృత్యం-కీలుగుర్రం-కన్యాయి కట్టలు-జడకోలాటం-జడకోపులు

**వీధి నాటకాలు**

జానపద నాటకాలు లేదా రూపకాలు అంటారు. బయిలాట-బయిల్నాటకం-వీధినాటకం-వీధి భాగవతం-యక్షగానం-చిందుభాగవతం-యానాది భాగవతం-నక్కల భాగవతం-జేగంట భాగవతం

**6. చిరతల రామాయణం, స్త్రీల నృత్యాలు**

గొబ్బినృత్యం-బతకమ్మ-జక్కికి-స్త్రీల కోలాటం

**7. జంతువులాటలు**

గంగిరెద్దులాట-పాము ముంగిసాట
ఎలుగుబంటి ఆట-పొట్టేళ్ళ విన్యాసాలు-కోళ్ళపందాలు-కోతులాట

**బొమ్మలాటలు**

తోలు బొమ్మలాట-బుట్ట బొమ్మలాట-తాటాకు బొమ్మలాట-చెక్కబొమ్మలాట

పైన తెల్పిన కళారూపాలు కాకుండా రాష్ట్రంలో పేర్లు తెలియనివి ఎన్నో వున్నాయి. కొన్ని కాలగర్భంలో కలిసిపోతున్నాయి. ఈ కళారూపాల ప్రదర్శన పద్దతి ప్రత్యేకం లయరాగ తాళ బేదాలతో సాగుతాయి. కళాకారులు ఆరోగ్యంగా ఉంటారు. వీటిలోని అడుగులు, వరుసలు-కోపులు-ప్రత్యేకం. వీటిని ప్రత్యక్షంగా చూస్తే వాటి గొప్పతనం తెలుస్తుంది. వ్యాసరూపంలో రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో ప్రత్యేకంగా ప్రదర్శన యోగ్యంగా వున్న మూడింటిని గూర్చి పరిచయం చేయడం జరుగుతుంది.

**8. తెలంగాణా ప్రత్యేక కథాగానం-ఒగ్గుకథ**

ఒగ్గునుపయోగించి చెప్పే కథ ఒగ్గుకథ. ఒగ్గోల్లు, ఒగ్గువారు కురుమల్లో ఒక తెగ, ముగ్గురు కళాకారులుంటారు. వారి సహకారం వుంటుంది. పురుషుడు స్త్రీ వేషం ధరించి ప్రధాన కథకుడుగా ఉంటాడు. ఇద్దరు వంతలుంటారు. ఒగ్గుడోలు గతిలో సాగుతుంది. ముఖ్యంగా వీరు మల్లన్న కథ-బీరన్న కథ చెబుతారు. భక్తితో కురుమల కుల సంప్రదాయాలలో కథాగానం చేస్తారు. ఇతర కులాల వారు కథాగానాలు ఏర్పాటు చేస్తారు. మొదటిగా ప్రార్థనతో మొదలుపెట్టి మంగళంతో ముగిస్తారు.

**9. గణపతి ప్రార్థన**

ఆదిగనాదిపతి ఆనందమూర్తి
ఆది గనాదిపతి వసరైన మూలశక్తి
ముందు పూజలు నీవి కదా మూలకిన్నెరలు మ్రోగంగా
యెలుక వాహన మెక్కితి వయ్యా యల్లలోకమేలితివయ్యా
తొండముతోటి నీల్లుతెచ్చి తోరపుబొజ్జాయి కడిగి
తండ్రిచేత పూజలు గొన్న సామి గనపతి నీకు మొక్కెద
బొల్లినంది యెక్కినావు బొడ్డుగంటలు కట్టినావు
కాశిలోన పూజలు గొన్న సామి గనపతి నీకు మొక్కెద